# మునుగోడులో బీఎస్పీ మద్దతు బీఆర్ఎస్‌కే

- బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పెండెం ధనుంజయ్యనేత


సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పెండెం ధనుంజయ్యనేత

చండూరు, నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగుడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి బీఎస్పీ పార్టీ మద్దతు తెలుపుతుందని బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పెండెం ధనుంజయ్యనేత అన్నారు. శుక్రవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎస్పీ మునుగోడు అభ్యర్థి ఆందోజు శంకరాచారి కాంగ్రెస్ అభ్యర్థి రాజగోల్‌రెడ్డి ప్రలోభాలకు లొంగి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారని ఆరోపించారు. శంకరాచారి తీరును తీవ్రంగా ఖండించారు. 2014లో ఎమ్మెల్యేగా కూసుకుంట్ల గెలిచినప్పుడే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందడం మొదలైందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తనకు పడవనే డబ్బులతో ఓటర్లను, నాయకులను కొనుగోలు చేయడం రాజగోపాల్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందనడానికి నిదర్శనమన్నారు. దళిత బహుజన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన రాజగోపాల్‌రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దళిత, బహుజనులకు సంక్షేమ పథకాలు అమలు అందించడంతో పాటు వారిని ఆపదలో ఆదుకున్నారని, డబ్బుతో రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెప్పటానికే బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు పృథ్వీరాజ్, రాంబాబు, పందుల సురేశ్, హరీశ్, బొమ్ము అంజియాదవ్, తీగల రమేశ్, శివకృష్ణ, వెంకటేశ్‌గౌడ్, వినోద్, లింగస్వామి పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల మద్దతు బీఆర్ఎస్‌కే


సమావేశంలో మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్

చౌటుప్పల్/సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17 : ముదిరాజ్‌లు బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ప్రకటిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని లక్కారం గ్రామంలోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ముదిరాజ్‌లు కృషి చేయాలని కోరారు. సమావేశంలో సంఘం సభ్యులు జగన్, ఆడెపు సురేశ్, యాట రమేశ్, గడ్డం సతీశ్, చింతల గణేశ్, పాశం శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్ల విజయం ఖాయం

- జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి


ఖుదాభక్ష్‌పల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 17 : రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని ఖుదాభక్షపల్లిలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ఓటు అభ్యర్థించారు. పూటకో పార్టీ మార్చే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాజగోపాల్‌రెడ్డికి కాంట్రాక్టులు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టవని విమర్శించారు. ప్రజలు కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మాగిరేశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య, బీసీసెల్ అధ్యక్షుడు కారింగు నర్సింహ, నాయకులు పాండయ్య, లక్ష్మయ్య, బాలయ్య, వెంకటయ్య, శ్రీను, సైదులు, భాస్కర్, జీవన్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

మునుగోడు, నవంబర్17 : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను శుక్రవారం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బాలకృష్ణన్ పరిశీలించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కొరటికల్, చీకటిమామిడి కేంద్రాల్లో వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అధికారులను సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ ఆర్.భాస్కర్, డీటీ నరేశ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు. ఆర్ఐలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కాళ్లు కడుగుతా

- నాకు కాంట్రాక్టులు లేవు.. ప్రజల కోసమే పని చేస్తా
- రూ.600 కోట్లతో మునుగోడును అభివృద్ధి చేశా
- సాగుకు 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలె
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి


గుజ్జ గ్రామంలో మాట్లాడుతూన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 17 : మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం, చర్లగూడెం ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కాళ్లు కడుగుతానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి, సర్వేల్, నారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. మరోమారు తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు కాంట్రాక్టులు లేవని, మునుగోడు నియోజకవర్గ ప్రజలతో నిత్యం కాంటక్ట్ అవుతూ వారి సంక్షేమానికి కృషి చేయడమే తన పని అన్నారు. మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధిలో వెనుకబడ్డ తెలంగాణ రాష్టాన్ని తొమ్మిదేండ్లలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. 2014 నుంచి 2108 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, మధ్యలో కాంట్రక్టర్ ఎమ్మెల్యేగా గెలువడంతో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. తిరిగి ఉప ఎన్నికలో తాను గెలుపొందాక నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నిమోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.72 కోట్లతో సీసీ రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మున్సిపాలిటీకి రూ.80 కోట్ల నిధులు, గిరిజన భవనానికి రూ.2 కోట్లు, గిరిజన గురుకుల పాఠశాల, చండూరు రెవెన్యూ డివిజన్, చౌటుప్పల్‌లో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణానికి రూ.90 కోట్లు, రూ.136 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. దాంతో పాటు కాల్వలపై, చెరువులపై చెక్ డ్యాంలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజల కనీస అవసరలను కూడా తీర్చలేకపోయాడన్నారు. తెలంగాణలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భాల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనకు మరోమారు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

### నీరా'జనం'

మండలంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారానికి వస్తున్నాడని తెలుసుకొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ శివారు నుంచి గ్రామంలోకి భారీ ర్యాలీ నిర్వహించారు. కోలాటాలు, డప్పులు, బోనాలు, బతుకమ్మలతో సాగిన ర్యాలీ ఆకట్టుకుంది. మహిళలు మంగళహారతి ఇచ్చి తిలకం దిద్ది ఆశీర్వదించారు.


సర్వేల్ గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రచారానికి హాజరైన ప్రజలు

### రాజకీయ బ్రోకర్ రాజగోపాల్‌రెడ్డి : పాల్వాయి స్రవంతి

సంస్థాన్ నారాయణపురం : తన స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టుల కోసం పూటకో పార్టీ మారే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజకీయ బ్రోకర్ అని బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. మండల కేంద్రంలో ఎమెల్యే వెంట ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 1800 కోట్ల కాంట్రక్ట్ కోసం కాంగ్రెస్ పార్టీని, మునుగోడు ప్రజలను తాకట్టు పెట్టిన ఆయన ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని తిరిగి ప్రజల ముందుకు వస్తున్నాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నపుంసకుల చేతిలో వెళ్లి పోయిందని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డికి దమ్ముంటే నియోజకవర్గంలో గల్లి గల్లీ తిరుగుదాం, ఆయన చేసిన ఒక్క అభివృద్ధి పనుల శిలాఫలకం చూపించాలని చాలెంజ్ చేశారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్, మునుగాల నారాయణరావు, జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, గంగాదేవీ సత్తయ్య, సర్పంచులు యాదిరెడ్డి, కొండా పద్మ, కట్టెల భిక్షపతి, సుర్వి యాదయ్య, ఎంపీటీసీలు ఈసం యాదయ్య, నర్రి పావని, నాయకులు జక్కడి ధన్వంత్‌రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, బకారం వెంకటేషం, సురపల్లి వెంకటేశం, చింతల కృష్ణయ్య, రాసాల వెంకటేశం, ఎడ్ల సత్తయ్య పాల్గొన్నారు.

### ఆందోళ్ మైసమ్మ ఆలయంలో పూజలు

చౌటుప్పల్‌రూరల్ : మండలంలోని మల్కాపురం గ్రామంలోని ఆందోళ్ మైసమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి ప్రత్యేక పూజలు చేశారు.

# యువత ఉపాధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కూసుకుంట్ల


యువత ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్17 : యువతకు ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన యువకుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వివిధ రంగాల్లో యువతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను యువత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల కుట్రలను యువత తిప్పికొట్టాలన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్ యువతకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, జడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తొర్పునూరి నర్సింహగౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.